# కమల విడాకులు

## జి. సరస్వతి




గోదావరి ఎక్స్‌ప్రెస్ చీకటిని చీల్చుకుంటూ విశాఖపట్నం వైపు పరుగులు పెడుతూంది. కిక్కిరిసి ఉన్న జనరల్ కంపార్ట్‌మెంటులో ఒక మూలగా సూట్ కేసు పెట్టుకొని నిలబడిన రామం శారీరకంగా, మానసికంగా నరకం అనుభవిస్తున్నాడు. కమల తనను విడిచి పెడుతూందన్న విషయం అతన్ని చిత్రహింసలకు గురి చేస్తూంది. ఈ విపత్తుకు తనే కారణం అన్న సంగతి పదే పదే గుర్తుకొస్తూ అతన్ని క్రుంగదీస్తూంది. ఇన్నాళ్ళూ ఏవేవో భ్రమలకు లోనై దిగులుతో, వేదనతో కమలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. ఈ సాయంత్రంతో తన భ్రమలు తొలగిపోయాయి. మనస్సులో కమల చోటు చేసుకోవటం ప్రారంభించింది. కాని సమయం మించిపోయింది! 'భగవాన్! నా కమలను నాకు దక్కించు' అని పదే పదే వేడుకోసాగేడు రామం.

* * *

మోహన్ రామం క్లాసుమేటు. ఒకట తరగతి నించి బి. ఏ. వరకు ఇద్దరూ కలిసి చదివారు. వారికి ప్రాణస్నేహం ఏర్పడింది. మోహన్ చెల్లెలు శారద రామంతో చాల చనువుగా ఉండేది. శాంతమ్మకు బుద్ధిమంతుడైన రామాన్ని చూస్తే అభిమానం. ఆమెకు భర్త పోయాడు. పెద్ద ఇల్లు, బోలెడు ఆస్తి ఉన్నాయి. తెలివితేటలతో అన్ని వ్యవహారాలను చూసుకుంటూ పిల్లల్ని జాగ్రత్తగా చదివిస్తూ ఉండేది.

యవ్వనంతో బాటు సోయగాలను సంతరించుకున్న శారదపై ప్రేమ పెంచుకున్నాడు రామం. ఆమె చూపే ఆప్యాయత, స్నేహభావం, తనను చూడగానే వెలిగే ఆమె కళ్ళు అతనెన్నో ఆశల హర్మ్యాలు నిర్మించుకోవటానికి దోహదం చేశాయి. భవిష్యత్తును గురించి తియ్యని కలలు కంటూనే దీక్షతో, పట్టుదలతో చదివి బి. ఏ. ఫస్టుక్లాసులో ప్యాసయాడు రామం. బ్యాంకు టెస్టులో, ఇంటర్వ్యూలో నెగ్గి క్లర్క్‌గా పోస్టింగు రాగానే విజయవాడ వెళ్ళిపోయాడు. మోహన్ 'లా' కాలేజీలో చేరేడు. శారద ఇంటరు సీనియరులోకి వచ్చింది.

* * *

రామం సంక్రాంతికి సెలవు పెట్టి తల్లిదండ్రుల దగ్గరికి విజయనగరం వచ్చేడు. అప్పటికి తను ఉద్యోగంలో చేరి రెండేళ్ళు దాటింది. మోహన్ లా ప్యాసయి ప్రాక్టీసు పెట్టాడు. శారద బి. యస్‌సి ఫైనలియరుకి వచ్చింది.

ఒరోజు సాయంత్రం రామం మోహన్ ఇంటికి వెళ్ళేసరికి శాంతమ్మ హాల్లో కూర్చొని స్నేహితురాలితో మాట్లాడుతూంది.

'రాం! ఎప్పుడొచ్చావు? బాగున్నావా?' అంటూ ఆప్యాయంగా పలకరించింది.

'మోహన్ గదిలో కూర్చోనోయ్! పావుగంటలో వస్తాడు,' అంది. రామం గదిలోకి వెళ్ళి కూర్చొని పత్రిక తిరగవేయసాగేడు. శాంతమ్మ, ఆమె స్నేహితురాలి సంభాషణలో తన పేరు వినబడేసరికి ఆసక్తిగా వినసాగేడు.

'వదినెగారూ! మీ శారదను ఇతనికిస్తారా? ఈడూజోడూ బాగుంటుంది.' అందామె.

'మా అమ్మాయిని ఇంజనీరుకో, డాక్టరుకో ఇవ్వాలనుకుంటున్నానమ్మా! ఇతను బి. ఏ. ప్యాసయి బ్యాంకులో గుమాస్తాగా చేస్తున్నాడు' అంది శాంతమ్మ.

'ఆస్తిపాస్తులైనా లేవా వదినెగారూ!'

'ఆస్తిపాస్తులేం లేవుగాని బాధ్యతలు మాత్రం బోలెడున్నాయి. తండ్రి సెంకడరీ

ప్రగెడు టీచరు. ఇతనే పెద్దకొడుకు. అక్కకు పెళ్ళయింది. ఇంకా తమ్ముళ్ళని చదివించాలి. చెల్లెలికి పెళ్ళిచేయాలి. అలాంటి కుటుంబంలో నాపిల్ల ఏం సుఖపడుతుంది? అందుకే బాదరబందీలు లేని పెద్దసంబంధంకోసం చూస్తున్నాను' అంది శాంతమ్మ. ఆమె తగ్గుస్వరంతో మాట్లాడినా ప్రతిమాటా రామం చెవిలో దూరింది. తను శారదపట్ల అసలు ప్రేమకో కూడదనే శాంతమ్మ అలాగ మాట్లాడిందేమో అనిపించింది. అతని మనస్సు చిన్నబోయింది. తోబుట్టువులు పైకిరావటానికి చేయూత నిచ్చేవాడు భార్యను సుఖపెట్టలేడా? తోబుట్టువుల బాధ్యతలెప్పటికీ ఉండిపోవుకదా! గుమాస్తాగా ఉద్యోగంలో చేరినవాడు తనశక్తి సామర్థ్యాలతో ప్రమోషన్లు సంపాదించుకోలేడా? వరుడికి బాదరబందీలుండరాదనే శాంతమ్మ స్వార్థపుటాలోచనకి రామానికి అసహ్యం కలిగింది. అయినా తనకు కావలసినది శారద! మాటిగా తను, ఆమె బైటపడకపోయినా తమ మనస్సుల్లో అనురాగం ఉంది. శారద తననే చేసుకుంటానని పట్టుబడితే శాంతమ్మ కాదనలేదు! ఒక్కగానొక్క కూతురు మనస్సు నొప్పించలేదు! రామానికింక అక్కడ కూర్చోబుద్ధికాలేదు. హాల్లోకి వచ్చాడు. 'నేను మళ్ళీ వస్తానండీ' అని శాంతమ్మతో చెప్పేసి బైటికి నడిచాడు.

బజార్లో పరాగ్గా నడుస్తున్న రామం, "రామం, ఎప్పుడొచ్చావు?" అన్న పలకరింతతో ఉలిక్కిపడ్డాడు. ఎదురుగా శారద నవ్వుతూ నిలబడుంది.

'శారదా! ఒక్కసారి పార్కుకి వస్తావా? ముఖ్య విషయం మాట్లాడాలి' అన్నాడు రామం.

'ఏమిటబ్బా అంత ముఖ్య విషయం?' అని ఆశ్చర్యపడుతూనే శారద అతని వెంట నడిచింది. మూలగా ఉన్న సిమెంటు బెంచి మీద కూర్చున్నారు.

'శారదా! నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను' అన్నాడు రామం. శారద గుండె ఝల్లుమంది. సేలనొప్పులు మూస్తూ కూర్చుంది. చిన్నప్పటి నించి తెలిసిన రామం, అందమూ, గుణవంతుడూ అయిన రామం తనను ఆరాధిస్తున్నాడు. తనకింకేం కావాలి! అతనితో తన వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుంది!

'నీ ఇష్టం చెప్పు శారదా!' అంటూ రామం ఆతృతగా అడిగాడు ఆమె ముఖంలోకి చూడటానికి ప్రయత్నిస్తూ. సిగ్గుతో వాలిపోయిన కళ్ళను ఎత్తి 'నా కిష్టమే రామం' అంది శారద. రామం ఆనందంతో తలమునకలై అంతలోనే చిన్నబోతూ, 'మీ అమ్మగారికి మన పెళ్ళి ఇష్టంలేదు శారదా! స్వతంత్రించి పెళ్ళి చేసుకోవటానికి సాహసించగలవా?' అని అడిగాడు.

'మా అమ్మ నా కోరికను కాదనదు రామం! మొదట ఒద్దన్నా నేను పట్టుపడితే తప్పకుండా ఒప్పుకుంటుంది.' అని శారద నమ్మకంగా చెప్పగానే రామం తేలికపడ్డాడు.

'మీ అమ్మగారు ఒప్పుకోగానే నాకు ఉత్తరం రాయి శారదా! నేను మా వాళ్ళకు తెలియబరుస్తాను' అని తన అడ్రసు ఒక కాగితం మీద వ్రాసి ఆమె చేతికిచ్చాడు. తరువాత రామం బజార్లోకి, శారద ఇంటికి నడిచారు.

* * *


శారద దగ్గర్నుంచి రావలసిన తియ్యని కబురుకోసం క్షణమొక యుగంగా ఎదురు చూసిన రామానికి ఆమె పెళ్ళి శుభలేఖ చూసేసరికి మతిపోయినట్లయింది. ఆ రోజంతా పిచ్చివాడిలాగ తిరిగాడు. మనస్సుకు నచ్చని పెళ్ళిని చేసుకుంటున్న శారద ఎంత బాధపడుతూందో అని దుఃఖించాడు. గొప్పింటి సంబంధం చేయాలనే ఆశతో గాఢంగా ప్రేమించుకున్న తమను విడదీసిన శాంతమ్మను కసితీరా తిట్టుకున్నాడు. చాలా రోజులవరకు అతను మామూలు మనిషి కాలేకపోయాడు. విజయనగరం వెళ్ళడం మానేశాడు.

* * *

రామం పరీక్షలో, ఇంటర్వ్యూలో నెగ్గి ప్రొబేషనరీ ఆఫీసరుగా సెలక్టయాడు. తమ్ముళ్ళు ప్రకాశం, చంద్రం డాక్టర్లుగా ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అన్నదమ్ములు ముగ్గురూ తలిదండ్రులకు అండగా నిలబడి చెల్లెలు కళ్యాణి పెళ్ళి ఘనంగా జరిపించారు.

రామానికెన్నో సంబంధాలు రాసాగేయి. శారద నుంచి మనస్సు మళ్ళించలేని రామం తనకు పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదని తండ్రి నారాయణమూర్తికి వ్రాసేవాడు. ఉద్యోగాల్లో స్థిరపడిన ప్రకాశానికి, చంద్రానికి పెళ్ళిళ్ళు చేసుకోవాలని ఉండేది. కాని తల్లిదండ్రులతో బాటు తమ ఉన్నతికి శ్రమించిన అన్న పెళ్ళి చేసుకోనిదే తాము చేసుకోవడం భావ్యం కాదని నిర్ణయించుకున్నారు. ఆ సంగతి వాళ్ళకి తెలియజేశారు.

సంపాదనపరులు, బుద్ధిమంతులు అయిన ముగ్గురు కొడుకులూ బ్రహ్మచారులుగా ఉండిపోతారేమోనని భయం పట్టుకుంది సావిత్రమ్మకు. పెద్ద కూతురు విజయ దగ్గరకు వెళ్ళి రామాన్నెలాగైనా పెళ్ళికి ఒప్పించమని చెప్పింది.



## ఆంధ్రపత్రిక

దినపత్రిక చదవండి

• సాహిత్య సేవకు

•• సాహిత్య స్థాయికి

• తాజా వార్తలకు

•• కొత్త శీర్షికలకు

చదవండి!

డా॥ ఎ. వి. కె. రావ్ B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము చాలీదా చేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టు ద్వారా చికిత్స కలదు

రావు్స క్లినిక్,

బి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 700 — 1010


దేహపుష్టికి ఆరోగ్యానికి

మండిగంటి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు





# కమల విడాకులు

విశాఖపట్నంలో ఉంటున్న విజయ అర్జెంటుగా రమ్మని వ్రాసిన ఉత్తరం చూసుకొని రామం నాలుగు రోజులు సెలవు పెట్టి విజయవాడ నుంచి వచ్చాడు.

భోజనాలు, పనులు పూర్తయాక విజయ తీరిగ్గా తమ్ముడి దగ్గరకి వచ్చి కూర్చుంది.

'రామం! నువ్వు వీలైనంత తొందరగా పెళ్లి చేసుకోవాలి. నీ వల్ల ప్రకాశం, చంద్రం కూడ పెళ్ళిళ్లు చేసుకోకుండా ఉండిపోయారు' అంది. రామం బాధగా అక్కగారి వైపు చూశాడు.

'నా కోసం వాళ్లను పెళ్లిళ్ళు మానుకో మనే మూర్ఖుడిని కానక్కా! నాకు చేసు కోవాలని లేదు. వాళ్లిద్దరికీ నచ్చినపిల్లల్ని చూసి చేసెయ్యండి' అన్నాడు.

'ఇంటికి పెద్దకొడుకువి, నువ్వు ఒంటరి బ్రతుకు ఈడుస్తూ ఉంటే మేమంతా సంతోషంగా ఉండగలమా రామం? మన బ్రతుకు మన ఒక్కరి కోసమే కాదు. అయిన వాళ్ళను సంతోష పెట్టడం కోసం రాజీ పడక తప్పదు. నా మాట విను రామం. అమ్మను, నాన్నని నొప్పించకు' అంది విజయ వచ్చెప్తున్నట్లు. రామం మాట్లాడలేదు. అతని మౌనాన్ని అంగీ కారంగా తీసుకొని విజయ అడ్వొకేటు వెంకట్రామయ్యగారి అమ్మాయిని చూపెట్టింది. చామన చాయలో, కళ గల ముఖంతో, బారెడు జడతో ఆకర్షణీయంగా ఉన్న కమలను రామం సరిగా చూడనేలేదు. 'శారద కానప్పుడు ఎవరైతేనేం?' అను కున్నాడు. అందగా ఉన్న రామాన్నిచూసి కమల కలల్లో తేలిపోయింది. రామం పెళ్లాడ్డమే చాలన్నట్లు సావిత్రమ్మ, నారాయణమూర్తి కట్నం, లాంఛనాల విషయంలో ఏ విధ మైన షరతులూ పెట్టలేదు. వాళ్ళడగ లేదని లోటు చెయ్యకుండా ఘనంగా పెళ్లి చేశారు వెంకట్రామయ్యగారు.

పెళ్లయిన వెంటనే సంవత్సరాది పండుగ రావటంతో నాలుగైదు రోజులు అత్తారింట గడపక తప్పలేదు రామానికి. భార్యను వెంట పెట్టుకొని సినిమాకు, షికారుకుగాని, ఊళ్ళోవున్న అక్కగారింటికి గాని వెళ్లక పోవటం గమనించి వెంకట్రామయ్యగారు, భార్య రుక్మిణమ్మ ఆశ్చర్యపడ్డారు. అల్లుడి వైఖరి వారికేమి అంతుపట్టలేదు. మొహమాటస్తుడు కాబోలు అని సర్దిపుచ్చుకున్నారు.

శ్రావణమాసంలో కమల విజయనగరం వెళ్లి నోములు నోచుకుంది. సావిత్రమ్మ కోడల్ని తీసుకొని వెళ్లి దిగబెట్టింది. క్రొత్త సంసారానికి కావలసినవన్నీ అమర్చి, కమలకు జాగ్రత్తలు చెప్పి వారం రోజు లుండి వెళ్లిపోయింది.

* * *

కమల వంటపనిలో, ఇంటిని తీర్చిదిద్ద డంలో నేర్పరి. ఇంటిని నీటుగా ఉంచడం, రామం బట్టలు విప్పటికప్పుడు సబ్బుతో ఉతికి ఇస్త్రీచేసి పెట్టడం, అతని వస్తువు లన్నీ వెతుక్కోవలసిన అవసరం రాకుండా సర్ది ఉంచడం చేసేది. అతను నోరు విప్పి అడగకుండానే అతని అవసరాలు గ్రహించి వేళకన్నీ అమర్చేది. కాని కమల రామం మనస్సుకు దగ్గరగా రాలేకపోయింది. అతని మనస్సెప్పుడూ శారద చుట్టూ తిరుగుతూ ఉండేది. ఆమెను పొందలేక పోయిన తన దురదృష్టానికి చింతిస్తూ కమలకు దూరంగా ఉండిపోయాడు. భర్త నిరాదరణ కమలను రంపపు కోతగా ఉండేది. కాని తల్లిదండ్రులు ఆందోళన పడతారనే భయంతో తన వ్యథను ఏనాడూ వారికి తెలియబరచలేదు. పుట్టింటికి అరుదుగా వస్తూ ఉండేది, అందరితో సరదాగా గడిపేది.

* * *

రామం పెళ్లయి మూడేళ్ళు గడిచి పోయాయి. ప్రకాశానికి, చంద్రానికి కూడ పెళ్ళిళ్లయాయి. హైదరాబాదులో ఉంటున్న ప్రకాశానికి కూతురు పుట్టిందని తెలిసి చూడటానికి వెళ్ళిన సావిత్రమ్మ తిరిగి విజయనగరం వెళ్తూ విజయవాడలో దిగింది. సావిత్రమ్మను చూసి రామం, కమల ఎంతో సంతోషపడిపోయారు. కమల అత్తగారి కన్నీ రుచిగా వండి పెట్టింది. దుర్గగుడికి తీసుకొని వెళ్ళింది. రామం తల్లికి జరీచీర, తండ్రి కోసం జరీపంచెల చాపు కొన్నాడు.

పెళ్లయి మూడేళ్లు దాటినా రామం

హస్తప్రయోగము • నపుంసకత్వము

సెక్సు హాస్పిటల్



దుర్బలులకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P
గవర్నర్‌పేట, విజయవాడ-2 (A.P.)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో

"విపణి వీధి"

ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటన లివ్వండి. కాలమ్ సెం.మీ. రు. 4 మాత్రమే.
వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

# కమల విడాకులు

భార్యకు దూరంగా ఉంటున్నాడని. కమల తన ఆవేదనను ఎవరితో చెప్పుకో లేక మనస్సులోనే ఇముడ్చుకొని కుమిలిపోతూందని గ్రహించిన సావిత్రమ్మ చాల బాధ పడింది.

ఆ రోజు ఉదయం తొమ్మిదిన్నరయింది. రామం భోజనంచేసి, బట్టలు మార్చుకొని, క్రాపు దువ్వుకుంటున్నాడు. కమల పెరట్లో బట్టలు ఉతుక్కుంటూంది.

'రామం!' అని పిలుస్తూ సావిత్రమ్మ గదిలోకి వెళ్ళింది.

'ఏమమ్మా!' అంటూ తల్లి వైపు తిరిగాడు రామం.

'కమలను నువ్వు నిరాదరణ చేయడం బాగాలేదు రామం! ఎన్నో ఆశలతో మన ఇంట అడుగు పెట్టిన ఆడపిల్లను దుఃఖ పెట్టడం తగదు' అంది సావిత్రమ్మ నచ్చ చెప్పే ధోరణిలో రామం తల్లి మాటలువిని నిర్లక్ష్యంగా తల విదిలించాడు

'నేనేం లోటు చేసాను?' అన్నాడు చిరగనట్టు.

'ఏం లోటు చేస్తున్నావో నీ మనస్సుకు తెలియదా రామం?' ఎదురు ప్రశ్న వేసింది.

'పెళ్ళొద్దు, పెళ్ళొద్దు అని గోల పెడితే వినకుండా చేశారు కదా! అనుభవించ వలసిందే' అన్నాడు రామం జోళ్ళు తొడుక్కుంటూ.

'అందుకని నీ మంచిచెడ్డల్లో, కష్ట సుఖాల్లో తోడు నీడగా ఉంటున్న భార్యను ఉసురు పెడతావా రామం?' అందిసావిత్రమ్మ బాధగా.

'అమ్మా! నన్ను విసిగించకు. కావాలంటే కమలను నీతో తీసుకొని వెళ్ళు. నాకు మన శ్శాంతిగా ఉంటుంది' అనేసి వెళ్ళడానికి ఉద్యుక్తుడయాడు.

''తప్పకుండా తీసుకొని వెళ్తానురా! పుట్టింటికి కూడ వెళ్ళడం తగ్గించి నీ అవసరాలన్నీ చూస్తూ ఉంటే నీకా పిల్ల విలువ తెలియటం లేదు. నాలుగు రోజులు దూరంగా ఉంటే నువ్వే పరుగెత్తుకొని వస్తావు అంది సావిత్రమ్మ.''

ఆరాత్రే గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి కమలను కూడ ప్రయాణం చేయించి విశాఖపట్నం తీసుకొనివెళ్ళి పుట్టింట దిగబెట్టింది సావిత్రమ్మ. రామం కాపురం గురించి విజయతో చెప్పి బాధ పడింది. రెండు రోజుల తరువాత విజయనగరం వెళ్ళి పోయింది.

* * *

వింత కాదనుకున్నా కమల వెళ్ళగానే ఇల్లంతా చిన్నబోయి నట్లనిపించింది రామానికి. 'ఆమె గాజుల గలగలలు, ఆమె పాదాలకుండే వెండి మువ్వల పట్టాల చేసే చిరుశబ్దాలు, పూజ చేసుకుంటూ సన్నని గొంతుతో చదివే శ్లోకాలూ వినబడకపోవ డం వెలితిగా తోచింది. రంగు రంగుల చీరలు ఆరవేసుకొనే దండెం బోసిగా ఉంది. పెరట్లో మొక్కలకున్న పువ్వులు వాడిపోయి రాలిపోతూ ఉండటం చూసిన రామానికి పూలచెండుతో ఉండే కమల బారెడు జడ గుర్తుకు వచ్చింది. తనకు తెలియకుండానే తన మనస్సు ఇవన్నీ గమనించిందా?' అను కొని ఆశ్చర్యపోయాడు.

ఆరోజు సాయంత్రం ఆఫీసు వదిలాక గవర్నరుపేట సెంటరులో నడుస్తూన్న రామం 'హలో రామం' అన్న పలకరింపుతో ఉలిక్కిపడ్డాడు. ఎదురుగా మోహన్ నవ్వుతూ నిలబడి ఉన్నాడు. అతని ప్రక్కన శారద, ఇద్దరు అందమైన పిల్లలు ఖరీదైన దుస్తుల్లో మెరిసి పోతున్నారు. శారద పెట్టుకున్న నగలు ఆమె చాలా గొప్పింటి కోడలని చెప్పక చెబుతున్నాయి.

''మా పిన్నిగారి అమ్మాయి పెళ్ళికని వచ్చాం రామం! మా బావ అర్జంటు పనులుండటంవల్ల పెళ్ళయిన వెంటనే హైద్రాబాద్ వెళ్ళిపోయాడు. నేను రేపు శారదని, పిల్లల్ని తీసుకొని విజయనగరం వెళ్తున్నాను.'' అన్నాడు మోహన్. శారద ఇప్పటికీ తననే గాఢంగా ప్రేమిస్తూ ఉంటుందని, మనస్సుకు నచ్చని పెళ్ళి చేసుకోవలసి వచ్చినందుకు క్రుంగిపోతూ ఉంటుందని ఊహించిన రామం ఆమె కళ్ళలోని తృప్తిని, గర్వాన్ని చూసి విస్తుపోయాడు.

''రామం జ్ఞాపకమున్నాడా శారదా?'' అని మోహన్ చెల్లెల్ని అడిగాడు.

'లేకేం?' అంటూనే శారద పిల్లల్ని తీసుకొని ఎదురుగా ఉన్న షాపులోకి

పడిచింది. తనతో ఒక్క మాటైనా మాట్లాడని ఆమె నిరక్ష్యవైఖరికి రామం మనస్సు చిన్నబోయింది. కొంచెం సేపు రామం, మోహన్ మాట్లాడుకున్నారు.

'వస్తానోయ్ రామం! విజయనగరం వచ్చినప్పుడు మా యింటికి రా' అనేసి మోహన్ కూడా షాపులోకి నడిచాడు. రామం బరువుగా అక్కడినించి కదిలాడు.

'రామం, రామం' అంటూ ఆత్మీయంగా ఆప్యాయంగా మాట్లాడే శారద, 'మన పెళ్ళికి అమ్మని ఒప్పిస్తాను' అని తియ్యని వాగ్దానం చేసిన శారద, తనెదురుపడినా పలకరించడానికి కూడ ఇష్టపడని స్థితికి వచ్చింది. అయినా తన పిచ్చిగాని, శారద మాట్లాడినా తనకుగాని, ఆమెకుగాని ఒరిగే దేముంది— ఇద్దరి దారులూ వేరైనప్పుడు? దిగులు, ఒంటరితనం నిండిన మనస్సుతో రామం తిరిగి తిరిగి రాత్రి తొమ్మిది గంట లవుతూ ఉండగా ఇల్లు చేరాడు. వీధి వరండాలో ఉన్న కుర్చీలో కూర్చొని పత్రిక తిరగవేస్తున్న అక్క విజయను చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లయింది.

'ఎప్పుడొచ్చావక్కా?' అంటూ గబగబా తాళం తీసి అన్ని గదుల్లో లైట్లు వేశాడు.

'ఈస్టుకోస్టులో వచ్చానురా! నువ్వెలాగూ ఇంటిదగ్గిరుండవని నా ఫ్రెండు కుసుమ ఇంటికి వెళ్ళాను. సాయంత్రం ఇక్కడికి వచ్చాను. నువ్వెప్పటికి వచ్చావు' అంది విసుగ్గా. ప్రక్కింటి వాళ్ళని గిన్నె అడిగి పోయించుకున్న పాలతో కాఫీ పెట్టింది. కాఫీ త్రాగాక రామం కొంత సేద దీరాడు. విజయ గబగబా వంట చేసింది. ఇద్దరూ స్నానాలు చేసి భోజనాలు చేశారు. రామం గదిలోకి వచ్చి అక్కకు పక్క ఏర్పాటుచేసి తనొక మంచం మీద నడుం వాల్చాడు. విజయ వంటిల్లు సర్ది, వక్కపొడి నములుతూ వచ్చి తీరిగ్గా మంచం మీద కూర్చుంది.

'నాలుగురోజుల క్రిందట కమల వాళ్ళ కజిన్‌తో బజారులో కనబడిందిరా' అంది విజయ. పత్రిక తిరగవేస్తున్న రామం మాట్లాడలేదు.

'వాళ్ళ మేనత్త కొడుకని పరిచయం చేసింది. ఎంత అందంగా ఉన్నాడో! అమెరికాలో డాక్టరుగా ఉన్నాడుట ...' రామం ఉలిక్కిపడి నిటారుగా అయాడు. చేతిలోని పత్రిక జారిపోయి క్రిందపడింది. విజయ అదేం పట్టనట్టు చెప్పుకుపోతూంది.

'మొదట కమలను అతనికే ఇవ్వాలనుకున్నారుట. కాని అమెరికా వెళ్ళినవాడు ఎప్పటికి వస్తాడో. వచ్చినా చేసుకుంటాడో లేదోనని ఊరుకున్నారుట. అతనికి మాత్రం కమలంటే చాల ప్రేమట. 'కమల కాపురం సవ్యంగా లేదు కదా! విడాకులు తీసుకుంటే నేను కమలను పెళ్ళి చేసుకొని అమెరికా తీసుకొని వెళ్ళి పోతాను' అంటున్నాడుట. వాళ్ళసంగతులన్నీ నాతో చెప్పి విడాకులకు నీ ఆమోదం తీసుకొని రమ్మని నన్ను పంపారు.'

'అక్కా! మీ కందరికీ మతులు పోయాయా? పెళ్ళయిన పిల్లకు మళ్ళీ పెళ్ళా?' అని అరిచాడు.

'పెళ్ళయిందన్న పేరే కాని ఆ పిల్ల ఒక్కనాడైనా సంతోషంగా గడిపిందా? నిన్ను పెళ్ళాడిన నేరానికి నీకు సేవచేస్తూ మూడేళ్ళు గడిపింది. కాని అప్పటి ముచ్చటా ఏమైనా తీర్చావా? ఏ పాపం ఎరగని కమల నీ నిరాదరణతో ఎందుకు క్రుంగిపోవాలి? అందుకే నీతో మాట్లాడి వీలైనంత త్వరలో విడాకులు ఏర్పాటు చేస్తానని చెప్పేను.' అక్క ధోరణికి బిత్తర పోయాడు.

'పెళ్ళంటే నూరేళ్ళ పంట అంటూ ఉపన్యాసాలు దంచుతావే! అలాంటి నువ్వు విడాకులకు వత్తాసు పలుకుతున్నావా?' అన్నాడు కోపంగా.

'పెళ్ళంటే నిజంగా నూరేళ్ళపంటే రామం. కాని ఆ పంటకు ప్రేమానురాగాలనే ఎరువు, నీరు ఉంటే కదా అది పచ్చగా ఉంటుంది. అవి కరువై ఎండిపోతున్న పంటను నిర్మూలించక చేసేదేముంది? అయినా కమలంటే నీకెలాగూ ఇష్టంలేదు కదా! విడిపోవడమే మంచిది. నీ ఇష్టం వచ్చిన రీతిలో నువ్వుండవచ్చు' అంది విజయ. రామం దిగ్గున లేచాడు. అందిన బట్టలూ, డబ్బూ సూట్‌కేసులో కూరేడు. 'ఆ విడాకుల వ్యవహారమేమిటో తేల్చుకొని వస్తాను' అని జోళ్ళు వేసుకొని గబగబా బైటికి నడుస్తూంటే విజయ తెల్లబోయి చూస్తూ నిలబడిపోయింది.

* * *

ఉదయం తొమ్మిదవుతూ ఉండగా రేగిన జుట్టు, ఎర్రనికళ్ళు, నలిగిన బట్టలతో సూటుకేసు పట్టుకొని రిక్షా దిగిన రామాన్ని చూసి వెంకట్రామయ్యగారు కంగారుగా లోపలికి ఆహ్వానించారు. రుక్మిణమ్మను కేకవేశారు. ఆవిడ లోపలి నించి వచ్చి ఆప్యాయంగా పలకరించి, వెళ్ళి కొడుకు వాసు చేత కాఫీ పంపింది.

కమల మాత్రం కనబడలేదు. 'బావతో ఎక్కడో షికార్లు చేస్తూంది కాబోలు' అనుకున్నాడు కసిగా. 'నువ్వు స్నానం, భోజనం కానిచ్చి విశ్రాంతి తీసుకోవోయ్ రామం! సాయంత్రం మాట్లాడుకుందాం' అన్నారు వెంకట్రామయ్యగారు కోర్టుకు వెళ్ళడానికి హడావిడి పడుతూ.

పన్నెండవుతూ ఉండగా రామం భోజనానికి కూర్చున్నాడు. విస్తట్లో ఉన్న పదార్థాలను చూస్తూ, 'బలి పశువును మేపడమంటే ఇదే కాబోలు' అనుకున్నాడు. రుక్మి

## భూమధ్య రేఖంత పొడవైన గొట్టం!

సోవియట్ యూనియన్ 1976 నుండి 45వేల కిలో మీటర్ల నూనె, సహజ వాయువు రవాణా గొట్టపు మార్గాలను నిర్మించింది. వీని మొత్తం పొడవును భూమధ్య రేఖ పొడవుతో పోల్చవచ్చు. ఈ గొట్టపు మార్గాలు సైబీరియా, మధ్యాసియాలలోని నూనె, సహజ వాయువు నిధులను సోవియట్ యూరోపియన్ ప్రాంతం, మధ్య భాగంతో కలుపుతున్నాయి. యూరప్ ఖండం మొత్తంలో అత్యంత పెద్దదైన "సోయూజ్ గొట్టపు మార్గం" దక్షిణ ఉరాల్స్‌నుండి పశ్చిమ సరిహద్దు వరకూ వెళుతుంది. సోవియట్ యూనియన్, తదితర తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు ఈ గొట్టపు మార్గాన్ని నిర్మించాయి. దీనివల్ల బల్గేరియా, హంగరీ, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, చెకోస్లోవాకియా, రుమేనియాలకు సోవియట్ సహజ వాయువు సరఫరాలు ఎంతో ఎక్కువ పెరిగాయి.

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

## రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంపదలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునేవారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన ఫోంబనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు కాని–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయందే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహా శీర్షికలో 'పజ్లు' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పడ్డ "ప్రతు"అను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. పం,

# కమల విడాకులు

అమ్మ కొసరి కొసరి వడ్డించింది. కాని కూతురు గురించి ఒక్క మాట మాట్లాడలేదు. దాంతో రామం అనుమానం బలపడి మనస్సు మరింత వికలమైపోయింది. సరిగా భోజనం చేయకుండానే లేచిపోయాడు.

సాయంత్రం బావతో షికారుకు వెళ్ళి వచ్చాడు. ఎనిమిదవుతూ ఉండగ మావగారితోపాటు భోజనానికి కూర్చోవడం అయిందనిపించి, తనకు కేటాయించిన గదికి చేరాడు. అత్తవారి ధోరణి అతనికేమీ అంతుపట్టలేదు. తనుగా ఏమీ మాట్లాడలేక పోయాడు.

రాత్రి పది గంటలైంది. దారీ తెన్నూ లేని ఆలోచనలతో సతమతమౌతున్నాడు రామం. మూడేళ్ళుగా పరిచితమైన గాజుల గలగలలు, వెండి మువ్వల పట్టాల చిరు శబ్దాలు వినిపించి, ఉలిక్కిపడి కళ్ళు విప్పి చూశాడు. కమల టేబిలుమీద మంచినీళ్ళ మరచెంబు, గ్లాసు ఉంచి వెనుదిరిగి వెళ్ళబోతూంది రామం ఒక్క ఉదుటున లేచి వెళ్ళి కమలను చేతులతో చుట్టేశాడు.

'నా పొరపాటును క్షమించి ఓర్పుతో నన్ను నీ వాడిని చేసుకోవాలి కాని, నాకింత శిక్ష విధిస్తావా కమలా?' అన్నాడు పశ్చాత్తాపం నిండిన స్వరంతో. కమల తెల్లబోతూ భర్త మొహంలోకి చూసింది. అతని కళ్ళు అనురాగ వర్షాన్ని కురిపిస్తున్నాయి.

'నువ్వు విడాకులు తీసుకొని మీ డాక్టరు బావను పెళ్ళాడి అమెరికా వెళ్తావని విజయక్క చెప్తే ఎంత బాధపడిపోయానో తెలుసా? నువ్వెక్కడ దూరమైపోతావో అని వెంటనే పరుగెత్తుకొని వచ్చాను. నన్ను విడిచిపెట్టవద్దు కమలా! మనం మన ఇంటికి వెళ్ళిపోదాం.' రామం మాటలు మృదుమధురంగా తొలిసారిగా చెవులకు సోకుతూ ఉంటే పరవశించిపోయిన కమల 'నాకసలు మేనత్తలే లేరు, ఇంక కొడుకెక్కడనించి వస్తాడు?' అంది గుసగుసగా. విజయకు శతకోటి వందనా లర్పిస్తూనే భర్త గాఢ పరిష్వంగంలో కరిగిపోయింది.

* * *

చిరునవ్వులు చిందిస్తూ గుమ్మంలో కొచ్చిన రామానికి, కమలకు హారతితో స్వాగతం పలికింది విజయ.